
కాలకన్య
MVS
PUBLICATIONS
మధుబాబు

# కాలకన్య

రచన

మధుబాబు

Kinige

© Author
© Madhu Baabu
This digital book is published by -
కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# కాలకన్య

**“రండి**....రండి....అయ్యలారా......అమ్మలారా......పిన్నలారా....పెద్దలారా .....రండి! చూడండి....చూసి మెచ్చుకోండి....రండి బాబూ, రండి ......”

మాటలు ఎంత రాగయుక్తంగా, వేగంగా వస్తున్నాయో నిశీధుడి చేతుల్లో వున్న చురకత్తులు అంత కంటే వేగంగా, ఒక రకమైన ఝంకారం చేస్తూ గాలిలోకి ఎగురుతున్నాయి.

ఒక దాని వెనుక ఒకటిగా కుడిచేతిలో నుంచి పైకి లేచి ఎడమ చేతిలోకి వాలుతున్నాయి. మళ్ళీ వెన్వెంటనే గాలి లోకి ఎగిరి కుడిచేతిలో చేరుతున్నాయి.

నోళ్ళు తెరుచుకొని సంభ్రమాశ్చర్యాలతో నిలబడి ఆ హస్తలాఘవాన్ని తిలకిస్తున్నారు సాకేత పురవాసులందరూ. పావు ఘడియపాటు కొనసాగిందా కత్తుల గారడీ – వారందరి కళ్ళఎదుటే ఒకదాని వెనుక ఒకటిగా నిశీధుడి దిట్టీలో దూరి పోయాయి చురకత్తులన్నీ.

హర్షధ్వానాలతో మోగిపోయింది ఆ ప్రదశమంతా. అందరూ ఆ యువకుణ్ణి అతని నేర్పరితనాన్ని మెచ్చుకో సాగారు. మరికొన్ని విద్యలు చూపించమని బలవంత పెట్టసాగారు.

చిరునవ్వుతో వారి కోరికను తిరస్కరించాడు నిశీధుడు. గురుదత్తమైన విద్యల్ని ఒకసారికంటే ఎక్కువ ప్రదర్శించ రాదని చెప్పి రచ్చబండ దాటి పుర వీధిలోకి అడుగు పెట్టాడు దట్టీ సవరించుకుంటూ.

అక్కడికి వంద అడుగుల దూరంలో చిన్న తాటియాకుల 'సావిడి' వున్నది. పుర వీధిన పోయే బాటసారులు ఆగి విశ్రాంతి తీసుకోవటానికి నిర్దేశింపబడిన స్థలమది. దాని ప్రక్కనే వున్న చెట్టు కింద నిశీధుడి ముసలి గుర్రం, నేల మీద వున్న గడ్డి పరకలను కొరుకుతున్నది ఓపికగా.

అశ్వానికీ తనకూ వున్న దూరాన్ని కనులతోనే లెక్క వేశాడు నిశీధుడు. వెనక నుంచి హెచ్చరిక వస్తే పోయి, అశ్వాన్ని అధిరోహించి పారిపోవటానికి వీలుందా లేదా అని......

ఆ తలంపు అతని మదిలో మెదులుతూ వుండగానే, రచ్చబండ దగ్గిర నుంచి అరుపులు వినవచ్చాయి.

“పట్టుకోండి.... పట్టుకోండి.... దొంగ..... దొంగ...... పారిపోతున్నాడు.!”

అంతవరకూ ప్రశాంతంగా నడుస్తున్న నిశీధుడు వెంటనే పరుగు తీశాడు. క్షణంలో పోయి అశ్వాన్ని కట్టుకొయ్యకు బంధించి వున్న తాటిని ఊడదీ ఒక్క గంతులో ఎగిరి అధివసించాడు. తల కిందికి వంచి, తోకను పైకెత్తి పరుగు అందుకుందా వృద్ధాశ్వం. సాకేత పురవాసులు తమ తమ అశ్వాలను అధిరోహించి వెన్నాడే ప్రయత్నాలు ప్రారంభించేసరికి సాకేత పురపు పొలిమేరలు దాటి మాయమై పోయింది.

అతను పోయిన దారినే పోయి పట్టుకుందామని ప్రయత్నించారు కొందరు వీరాగ్రేసరులు. వారి ప్రయత్నాలేవీ ఫలించలేదు. తిరిగి తిరిగి అలసిపోయి ఇళ్ళకు చేరుకున్నారు.

రచ్చబండ దగ్గిర ఇంకా జనం గుమికూడే వున్నారు. అందరూ పారిపోయిన యువకుడి గురించే మాట్లాడుకుంటున్నారు.

“అబ్బ....అతని హస్తలాఘవం మాత్రం అసామాన్యం సుమా!” మెచ్చుకున్నారు కొందరు.

“ఆఁ – ఆఁ అసామాన్యమే మన రత్న శ్రేష్టి బంగారు నాణేల మూట చూడాలాఘవంగానే కొట్టేశాడు. ” గుసగుసలాడారు మరికొందరు.

“మంచి పని చేశాడు వడ్డీలకు వడ్డీలు కట్టి దోచుకున్న డబ్బది. నిలుస్తుందా? నన్నడిగితే ఆ యువకుడిని పూలమాలలతో సత్కరించాలి. ” రత్న శ్రేష్టి దుండగాలకు బలియైన ఒక పౌరుడు గొణిగాడు.

ఏమయితేనేం రత్నశ్రేష్టి యింటిలో వున్న వెయ్యి వరహాలు గల్లంతై పోయాయి. చురకత్తుల గారడీలో ప్రేక్షకులను మైమరపించి, వారా మత్తునుండి తేరుకోక ముందే చెయ్యవలసిన పని చేసి మాయమయ్యాడా యువకుడు.

చీకటి పడే దాకా సాకేత పుర రచ్చబండ దగ్గిర అతని నామస్మరణే జరిగింది.

* * *

మసక చీకట్లు కమ్ముతుండగా ఒక చిన్న గ్రామాన్ని సమీపించాడు నిశీధుడు. అప్పటికి అతని వృద్ధాశ్వం బాగా అలపు చెంది వుంది. దాన్ని మరింత ఆయాస పెట్టటం ఇష్టం లేక దిగి, నడిపించుకుంటూ గ్రామంలోకి అడుగు పెట్టాడు.

పదునెనిమిది వర్షాల ప్రాయపువాడు నిశీధుడు. నూనూగు మీసాలు ఇంకా వచ్చీ రానట్లే కన్పిస్తున్నాయి. నవ్వితే సొట్టలు పడే బుగ్గలు. ఎప్పుడూ నవ్వుతూ వుండే పెదిమలు, అతన్ని చూస్తే ఎవరికైనా అదొకమాదిరి అభిమానం కలుగుతుంది. అతని మనస్తత్వం కూడా అలాంటిదే. ఏ రోజు కారోజు హాయిగా బ్రతకటమే అతని ధ్యేయం. రేపటి సంగతి రేపు చూసుకోవచ్చనే ధైర్యం అతనిది. అందుకే సుడిగాలికి ఎగిరిన పండుటాకులా వున్న చోట వుండకుండా దేశాటన చేస్తున్నాడు.

నిశీధుడికి తల్లిదండ్రులు కాని – అక్కా చెల్లెళ్ళు గాని ఎవరూ లేరు. అతని కోసం విచారించే వారూ లేరు. సంతోషించే వారూ లేరు. అతనికి వున్నదల్లా ఆ వృద్ధాశ్వం. దట్టీలో వున్న చురకత్తులు – అవే అతని ఆస్తి పాస్తులు......ఎటువంటి పరిస్థితినయినా ఎదుర్కోగల బుద్ధి కుశలత, సాహసం పెట్టని సొమ్ములు.

చీకటి పడగానే భోజనాదికములు ముగించుకొని పక్కకు ఎక్కుతున్నారా గ్రామస్తులు. కష్టజీవులు, వారి అలవాటది. నిశీధుణ్ణి, అతని అశ్వాన్ని చూడగానే గ్రామ పెద్ద సాదరంగా ఆహ్వానించాడు. ఎటువంటి వారినైనా ఆహ్వానించి అతిధి సత్కారాలు చెయ్యటం వారి ప్రత్యేక లక్షణం.

నిశీధుడికి మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా, తన కుర్రవాళ్ళను పిలిచి అశ్వాన్ని పశువుల చావడిలో కట్టించాడు. వేడి వేడి వరి అన్నంతో అతని క్షుద్బాధను అంతరింపచేశాడు.

చలువ దుప్పటి పరిచిన మంచం మీద అతనికి పడక వేయించాడు. కడుపునిండా భుజించి పడక మీద మేను వాల్చాడు నిశీధుడు. అంతవరకూ

అతనికీ ఆ గృహస్థుకూ మధ్య ఒకటి – రెండు మాటలు తప్ప మరేమీ సంభాషణ నడువలేదు.

మెత్తటి తలగడ మీద శిరస్సు ఆనించగానే మాగన్నుగా నిద్రపోయాడు నిశీధుడు. ఆ సమయంలోనే అక్కడకు చేరిన గ్రామస్థుల మాటలు అతని కర్ణేంద్రియాలకు సోకాయి.

ఎండలు కాసే తరుణమది....సరియైన నీటిపారుదల సౌకర్యాలు లేక బాధపడుతున్నారా గ్రామస్థులు, ఆ గ్రామానికి ఆధారమైన చెరువు మెరక పడింది. దాన్ని బాగు చేయించేవారు లేరు. అందుకు తగిన ధనం బాగు చేయించేవారు లేరు. అందుకు తగిన ధనం కూడబెట్టలేక అవస్థలు పడుతున్నారు వారందరూ.

ఆ మాటల తర్వాత మరింకే సంభాషణలు జరిగాయో నిశీధుడికి తెలియదు. వెయ్యి ఏనుగులు మీద పడి తొక్కినా మెలకువ రానంత గాఢ నిద్రపోయాడు.

* * *

తూర్పు దిక్కున తొలి వెలుగులేక పొడచూపగానే లేచి పంచలోకి వచ్చాడు గ్రామాధికారి – రాత్రి వచ్చిన వాడేమో చూద్దామని. మంచం ఖాళీగా వుంది. దానిమీద పరిచిన దుప్పటి మడత పెట్టి వుంది. అలాగే పోయి పశువుల శాలలో చూశాడు. ముసలి గుర్రం కూడ లేదు.

నిశీధుడు తనకు చెప్పకుండా పోయినందుకు బాధపడలేదా అమాయక గ్రామస్థుడు. పొద్దున్నే కాస్త చలిది అన్నం తినిపోయినట్లేయితే బాగుండేది కదా అని చింతించాడు.

ఆ చింతతోనే నిశీధుడు శయనించిన మంచం దగ్గిరికి వచ్చాడు శుభ్రంగా మడతపెట్టిన చలువ దుప్పటి మీద చిన్న మూట ఒకటి వుంది. మూటకింద ఒక తాటి ఆకు మీద చురకత్తి మొనతో వ్రాసిన లేఖ కనిపించింది.

అవి రెండూ పట్టుకొని ఆ గ్రామంలో కొద్దిగా చదువనూ, వ్రాయనూ నేర్చిన దేవీ మందిర పూజారి దగ్గిరికి పరుగెత్తాడు. గ్రామాధికారి అతనితో పాటు మరి కొంత మంది గ్రామస్థులు కూడా అక్కడ చేరారు. వారందరి సమక్షంలో తాటియాకు మీది లేఖను చదివాడు దేవీ ఆలయపు పూజారి .

> "అతిధ్యమిచ్చి ఆదరించిన గ్రామస్థులకు నా వందనాలు. మీ అతిధ్యం మరుపు రానిది. రాత్రి నిద్ర పట్టబోతుండగా మీ కష్టాలు విన్నాను. నాకు చేతనయినంత సహాయం చేద్దామనుకున్నాను. ఈ సంచీలో వెయ్యి వరహాలు వున్నాయి. వాటితో మీ చెరువు బాగు చేయించుకొని పంటలు పండించుకోండి. నా లాంటి వాళ్ళకు నలుగురికీ అతిధ్యమిస్తూ వుండండి. అదే మీరు చేయగల ప్రత్యుపకారం.
>
> - నిశీధుడు. "

సంచీ విప్పి అందులో వున్న డబ్బు లెక్క పెట్టాడు పూజారి పది వందల వరహాలున్నాయి. వాటిని చూసి నోట మాట రాక నిలబడిపోయారు గ్రామస్థులందరూ, ఆ రోజుతో కష్టాలు గట్టెక్కాయి.

ఆ రోజు నుంచీ సంధ్య దీపం పెట్టి నిశీధుడి పేరు చెప్పి దణ్ణం పెట్టుకోసాగారు.

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/kbook.php?id=1911

* * *

Read other books of Madhu Babu @

http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20